నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

16వ వసంతంలోకి







మహబూబ్‌నగర్ వనపర్తి నాగర్‌కర్నూల్ జోగులాంబ నారాయణపేట్

శుక్రవారం 23 సెప్టెంబర్ 2022 : పేజీలు 8


## గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పిస్తాం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :అటవీ సంరక్షణ, పునర్జీవనానికి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చాలా కాలంగా పోడు భూములను సాగు చేస్తూ,అటవీ హక్కు పత్రాలు పొందని గిరిజన, గిరిజ నేతరులకు న్యాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో పోడు భూములపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 28,343,44 ఎకరాలలో అటవీ విస్తీర్ణం ఉన్నదని, 6 మండలాలలో భూ అక్రమణ అటవీ ప్రాంతం ఉన్నదని ఆయన సూచించారు. ఆరు మండలాలలో, 35 గ్రామ పంచాయతీలలో, 54 ఆవాసాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. 35 గ్రామాలలో 60,74-38 ఎకరాలకు సంబంధించిన 3,214 క్లెయిమ్‌లు స్వీకరించినట్లు ఆయన సూచించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ , అటవీశాఖలు సమన్వయంతో ఎంపీడీఓలు, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి 2005 సంవ త్సరానికి ముందు నుండి అన్యాక్రాంతం అయిన పోడు భూములు సాగు చేస్తున్న గిరిజ నులను , మూడు తరాలు అనగా 75 సంవత్స,రాల నుండి పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనేతరులకు సంబంధించిన క్లైయిమ్‌లను గ్రామ స్థాయి కమిటీలో క్రెయిమ్ దారు సమక్షంలో క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టాలని ఆయా స్థాయి కమిటీలో తీర్మానాలను, రిజిస్టర్లను పక్కాగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. అటవీ భూములలో పోడు వ్యవసాయం ఎప్పటి నుండి జరుగుతున్నదన్న వివరాలను శాస్త్రీయంగా నిర్ధారించేందుకు శాటిలైట్ మ్యాపుల ప్రకారం సాకేతితతో జీపీఎస్ సిస్టం ద్వారా డిజిటల్ సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించి, పక్కాగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. మండల పరిషత్ అధికారులు, ఫారెస్ట్ రేంజ్ అధికారులతో సమన్వయం చేసుకొని నిర్ధేశించిన ప్రోఫార్మా ప్రకారం డిజిటల్ సర్వే నిర్వహించి. గ్రామాల నుండి తీర్మానాలు పంపాలని ఆయన సూచించారు. పోడు భూములు సాగు చేస్తున్న నిజమైన గిరిజన, గిరిజనేతరులకు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఒదించటం జరుగుతుందని, ఆ తదుపరి అటవీ భూములు అక్రమణలు జరుగ కుండా, వాటి పునర్జీవనానికి అటవీ రక్షణ చట్టం అమలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పోడు భూములను సర్వే చేసి గిరిజన, గిరిజనే తరులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ,ఏక్ యాస్మిన్ బాష, జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ , జడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, అటవీ శాఖ అధికారి రామ కృష్ణ, శ్రీనివాస్ , అదనపు డీఆర్‌డీఓ కృష్ణయ్య, తహ సీల్దార్ రాజేందర్‌గౌడ్, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ

### ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి



మాగనూరు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి 18 సంత్సరాలు నిండిన ఆడపర్చులకు గురువారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందువుల పండుగ రాష్ట్ర పండుగలు అని ఆ పండుగలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ప్రతి ఆడపర్చు నూతన వస్త్రాలు ధరించాలని ఉద్దేశంతో చీరల పంపిణీ కార్యక్రమం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎంపీపీ శ్యామలమ్మ, , జడ్పీటీసీ వెంకటయ్య, వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఉప సర్పంచ్ సుధా, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఏపిఎం రామలింగం, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటరెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, మక్తల్ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహగౌడ్, సత్యారెడ్డి, ఆర్ఐ శ్రీశైలం, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, సీసీలు చెన్నప్ప, బాబు, ఇంచార్జీ డీలర్ , కొత్తపల్లి , బాల్‌రెడ్డి, మహిళా , సమైక్య లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు భేష్

### - జమ్మూ కాశ్మీర్ ప్రజాప్రతినిధులు అధికారుల బృందం



మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి మేజర్ న్యూస్ : మహబూబ్ నగర్ జిల్లాలో అమలవుతున్న పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి పథకాలతో పాటు,ఇతర అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరు బాగుందని జమ్మూ కాశ్మీర్ కు చెందిన ప్రజా ప్రతినిధులు,అధికారుల బృందం పేర్కొంది.రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఈ బృందం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని కెసిఆర్ ఎకో అర్బన్ పార్కును సందర్శించారు.జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, జిల్లా అధికారులు డీఎఫ్ ఓ సత్యనారాయణ, డిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పర్యటక శాఖ అధికారి యు. వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో జ్యోతిలు వీరికి కె సి ఆర్ ఎకో అర్బన్ పార్క్ వద్ద ఘన స్వాగతం పలికి జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృ ఎద్ధి కార్యక్రమాలపై వివరించారు. మిగతా 2లో

## అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం

▶▶ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ▶▶ మల్దకల్ మండల కేంద్రంలో నూతన పింఛన్ పత్రాలు పంపిణీ

▶▶ హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ సరిత, వినియోగదారుల ఫోరం చైర్మన్ తిమ్మప్ప



గద్వాల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయం గా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురు వారం మల్దకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలానికి నూతనంగా మం జూరైన 1224పింఛన్లకు సంబంధించిన పత్రాలు, ఆసరా కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత, రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్య మంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని నేరుగా లబ్ధిదారులకు అందేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని 57సంవత్సరాలు పైబడిన వారందరికి ఆసరా పింఛన్లు అందజేస్తుందని, వితంతువులు, ఒంటరి మహిళ, గీత, చేనేత, కార్మికులు, కొత్తగా డయాలసిస్, హెచ్ఐవీ రోగులకు రూ. 2016లు, వికలాంగులకు రూ. 3016లు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే రైతుల కోసం రైతుబంధు, రైతుబీమాతోపాటు 24గంటల కరెంట్ అందజేస్తుందన్నారు. దళితులందరు ఆర్థికా భివృద్ధి సాధించాలని దళితబంధును ప్రవేశపెట్టడం జరి గిం దన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు నేరు గా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత కేసీ ఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా అమలు కావడం లేదని తెలిపారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం తపించే కేసీఆర్ వెంట మనందరం నడవాలని పిలుపునిచ్చారు. అప్పుడే బం గారు తెలం గాణ సాధ్యమని, మత విద్వేషాలను రెచ్చ గొట్టే వారి మాటలను నమ్మొద్దని అన్నారు. మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
23 సెప్టెంబర్ 2022

## దసరా పర్వదినం జరుపుకునే పేదల ఇళ్లల్లో సంతోషం నింపడానికే బతుకమ్మ చీరలు : మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ ఃదసరా పండుగ పర్వదినం జరుపుకునే పేదల ఇళ్లల్లో సంతోషం నింపడానికి ముఖ్యమంత్రి బతుకమ్మ చీరలను అందజేశారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలో 8,9 వార్డులకు సంబంధించి మర్రికుంట కాలనీలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి దసరా పర్వదినానికి తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేస్తున్నదని తెలిపారు. ఇంతేగాక ముస్లింలకు రంజాన్, క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ కూడా దుస్తుల పంపిణీ చేసి అన్ని మతాలను గౌరవిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బతుకమ్మ చీరలు పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఒక కూతురు తన పుట్టిన ఇంటికి వెళ్లి చీర సారతో భర్త ఇంటికి వస్తుందని తన తల్లిదండ్రులు ఎంత ధర పెట్టి తెచ్చారు అని వివరించకుండా తల్లిదండ్రులు పెట్టిన చీరను గౌరవిస్తుందని, అలాగే ముఖ్యమంత్రి ప్రతి మహిళను గౌరవించే విధంగా బతుకమ్మ చీరలు అందరికి అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం



***మొదటిపేజీ తరువాయి...*** అనంతరం బతుకమ్మ సంబరాల సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దసరా కానుకగా ఆడపడుచులందరికి పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ సరోజమ్మ, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ జంబు రామన్ గౌడ, మార్కెట్ చైర్‌పర్సన్ రామేశ్వరమ్మ, ఎంపీపీ రాజారెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, సర్పంచు యాకోబు, రైతుబంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తెరాస నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తే చర్యలు తప్పవు

### -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చందునాయక్



గద్వాల, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎవరైనా అనుమతులు లేకుండా, అర్హత లేని వ్యక్తులు క్లినిక్‌లు, ల్యాబ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చందునాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల జీఓ నం. 64, 65 ప్రకారం జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లను నాలుగు వైద్య బృందాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా ఎలాంటి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారిని గుర్తించి సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు కాని, ల్యాబ్‌లు కాని ఎవరి పేరున అనుమతులు ఉంటాయో వారే నిర్వహించాలని, ఇతరులు ఎవరు నిర్వహించినా వాటిని సీజ్ చేస్తామని అన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కువగా ఆర్‌ఎంపీలుగా చెలామణి అవుతున్న వారు వారి అర్హతకు మించి వైద్యం అందించేందుకు ప్రయత్నిస్తున్నారని, వారికి ప్రథమ చికిత్స చేయించేందుకు మాత్రమే అవకాశం ఉంటుందని, ఎవరైనా సొంతంగా తెలిసి తెలియని వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల్లో క్వాలిఫైడ్ వైద్యులు, టెక్నిషియన్లు, సిబ్బంది మాత్రమే విధులు నిర్వహించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా చర్యలు తప్పవన్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లపై పది రోజులపాటు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు.

## శ్రీ మహర్షి వాల్మీకి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ ఃమండల పరిధిలోని మద్దూరు గ్రామంలో రామాయణ సృష్టికర్త శ్రీ మహర్షి వాల్మీకి దేవాలయం నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజనమ్మ బాలవర్ధన్, ఉప సర్పంచ్ , స్వాతి శేఖర్‌లు పాల్గొని మాట్లాడుతూ వాల్మీకీ కులస్తుల ఆరాధ్య గురువైన శ్రీ వాల్మీకీ మహర్షి ఆల నిర్మాణానికి వాల్మీకీ కులస్తులు ఐక్యంగా తమ సొంత ఖర్చులతో నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సద్దల బాలకిష్టన్న తన సొంత ఖర్చులతో శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహాన్ని అందజేయగలన్నారు. వాల్మీకి కులస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాల్మీకి కులస్తులు, మామిళ్ల అంజన్న, సద్దలి పెద్ద అంజన్న, దేశం అనిల్ , సంజీవ, మారుతి, సత్యరాజ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ జిల్లాలో అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరు భేష్






***మొదటిపేజీ తరువాయి...*** పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృాఎద్ధి పథకాల తోపాటు ,మహబూబ్ నగర్ జిల్లాలో గడచిన 8 సంవత్సరాలలో సాధించిన అభివృాఎద్ధి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ నేతృాఎత్వంలో మహబూబ్ నగర్ పట్టణం,నియోజకవర్గం, జిల్లాలో సాధించిన ఆభివృాఎద్ధి తదితర అంశాలను తెలియజేశారు. కె.సి ఆర్ ఎకో అర్బన్ పార్క్ 2097 ఎకరాలలో ఉందని దేశంలోనే ఇది పెద్దదని, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ నేతృాఎత్వంలో ఈ పార్కును మరింత అభివృాఎద్ధి పరచనున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రెసెంటషన్ ద్వారా వివరించారు. జిల్లాలో పంచాయతీ రాజ్ విధానం అమలు,కార్యక్రమాలపై జెడ్ పి సి ఈ ఓ జ్యోతి వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా గతంలో మహబూబ్ నగర్ పరిస్థితి, ఇప్పటి పరిస్థితిని కళ్లకు కట్టినట్లు ఫోటోల ద్వారా జిల్లా పర్యటన శాఖ అధికారి వెంకటేశ్వర్లు జమ్మూ కాశ్మీర్ బృాఎందానికి వివరించారు.అనంతరం వీరు కేసీఆర్ ఎకో అర్బన్ పార్క్ లోని బట్టర్ ఫ్లై పార్కు ,నాణేల పార్కు ,జింకల పార్కు ,అడ్వెంచర్ పార్క్, రైన్ వాటర్ పార్క్ తదితర అన్నిటిని పరిశీలించారు. ఈ సందర్భంగా బృాఎందంలోని సభ్యులు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృాఎద్ధి కార్యక్రమాల అమలు తీరును బుధవారం నుండి పరిశీలిస్తున్నామని, ఈ పథకాలను బాగా అమలు చేస్తున్నారని ,అంతేకాక మహబూబ్ నగర్ పట్టణాన్ని కూడా ఎంతగానో అభివృాఎద్ధి చేసినట్లు తమకు తెలుస్తున్నదని అన్నారు .ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలు పచ్చదనాన్ని పెంపొందించేందుకు రెండు కోట్ల విత్తనబంతులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం, అదేవిధంగా ఊట కుంటలు, గల్లీ కంట్రోల్ లతో పాటు, వాగులపై చెక్ డ్యాములు నిర్మించి భూగర్భ జలాల పెరుగుదలకు కృాఎషి చేయడం వంటి అంశాల పట్ల వారు సంతృాఎప్తిని వ్యక్తం చేశారు. ఆ తర్వాత జిల్లా పరిషత్ లో వివిధ విభాగాలలో పంచాయతీ రాజ్,గ్రమీణాభివృాద్ధి పథకాల అమలును పరిశీలించారు. ఈ బృాఎందంలో జమ్మూ కాశ్మీర్ జిల్లాల జెడ్ పి చైర్మన్లు శిల్ప దూబే, అహ్మద్ రుణ్యాల్, హాకీమా బేగం,జహీదా హమీద్ ,వైస్ చైర్మన్లు,అసిస్టెంట్ కమిషనర్ సుర్జీత్ అలీ ఉన్నారు. జిల్లా నుండి జెడ్ పి సి ఈ ఓ జ్యోతి,డి ఎఫ్ ఓ సత్యనారాయణ, డిపివో వెంకటేశ్వర్లు,డిప్యూటీ సి ఈ ఓ మొగులప్ప,ఎం జి ఎం ఆర్ ఏ జి ఎస్ ఇంచార్జ్ లక్ష్మీ నారాయణ,ఎఫ్ ఆర్ ఓ రాజా శేఖర్ తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులు నాణ్యవంతంగా చేపట్టాలి

### 33వ వార్డు కౌన్సిలర్ అలేఖ్య తిరుమల్



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ ఃజిల్లా కేంద్రంలోని వల్లబ్‌నగర్ 33వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యవంతంగా చేయాలని కౌన్సిలర్ అలేఖ్య తిరుమల కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిర్మాణ పనులను గురువారం ఆమె స్వయంగా పర్యవేక్షించి నాణ్యవంతంగా ఉండాలని అధికారులకు సూచించారు. అలాగే కౌన్సిలర్ భర్త మాజీ కౌన్సిలర్ ఉంగులం తిరుమల్ , సీసీ రోడ్డు పనులు చేసే చోట అక్కడే నిలబడి ఇసుక సిమెంట్ , కంకర వంటి వాటిని సమపాళ్లల్లో నాణ్యవంతంగా కలిపించి రోడ్డు పనులు చేయించారు. తమ కాలనీలో నూతనంగా వేస్తున్న రోడ్డు పనులు పూర్తయితే ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు తీరుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పీడిఎఫ్ బియ్యాన్ని రీసైకింగ్ చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం దారుణం



**- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి**

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి**

కల్వకుర్తి మేజర్ న్యూస్ : పీడిఎఫ్ బియ్యాన్ని రీసైకింగ్ చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని కొన్ని రైస్ మిల్లల్లో జరుగుచున్న పిడిఎఫ్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేస్తుంటే అధికారులు చూసి చూడనట్లుగా వివరిస్తున్నారన్నారు, రాష్ట్రంలో పేద ప్రజలకు ఆకలి నింపడానికి వెనుకబడిన వర్గాలకు ఉచిత బియ్యం రేషన్ షాప్ ల ద్వారా పేదలకు ఇస్తున్న బియ్యం కొందరు రేషన్ డీలర్ మిల్లు యాజమాన్యాలు అధికారులు నిగ లేకపోవడంతో విచ్చలవిడిగా మిల్లులకు సరఫరా చేసే కంట్రోల్ బియ్యాన్ని రీసెర్కులర్ చేసి మిల్లుల నడువుతున్నా చూసి చూడనట్లుగా విహరించడంలో అధికారుల పాత్ర కూడా ఉందని అన్నారు, ఇప్పటినుంచి విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కల్వకుర్తి నియోజకవర్గంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మర్దకుల సైదులు యాదవ్, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తోటపల్లి అనిల్ కుమార్, మైనార్టీ నాయకులు రఫీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న అంజి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఆసరా పింఛన్లు : జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి



కోయిలకొండ మేజర్ న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి నిరుపేద కుటుంబాలకు ఆసరా పింఛన్లు ఇచ్చి ఆదుకోవడం జరిగిందని జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలో ఉన్న కోతలబాద్, మల్కాపూర్, సూరారం, లింగాల్ చెడు, శేరి వెంకటాపురం, మోధిపూర్, జమాల్పూర్, చింతల తండా, పలుగు తండా, కోయిలకొండ, ఇబ్రాహీంనగర్ గ్రామపంచాయతీలలో తెలంగాణ ప్రభుత్వం నుంచి మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నారాయణపేట నియోజకవర్గం సమన్వయ కర్త రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజేందర్ ప్రసాద్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచులు కరుణాకర్ రెడ్డి, చరితా దయాకర్‌రెడ్డి, స్వప్న రవి, సుందరమ్మ, మోహన్‌రెడ్డి, భీమన్న, జిల్లా రైతు కమిటీ మెంబర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు కన్వీనర్ మల్లయ్య యాదవ్, ఎంపిటిసి సత్యయ్య



గౌడ్, ఉపసర్పంచు వెంకటయ్య, మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మతమార్పిడిలను నిరోధించండి

## విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ డిమాండ్

మక్తల్ , మేజర్ న్యూస్ ః పట్టణంలోని రాయిచూర్ రోడ్ బీసీ కాలనీ సమీపంలో ఇంటి పర్మిషన్ తీసుకొని అక్రమంగా చర్చి నిర్మాణం చేయడం , అక్కడ చర్చి కార్యక్రమాలు నిర్వహిస్తున్నార ని విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కాలనీలో ఏ ఒక్క కుటుంబం కూడా క్రిస్టియన్స్ సంబంధించిన కుటుంబాలు లేవు అక్కడ హిందువుల కుటుంబాలను ఆర్థికంగా వెనుకబడిన వారిని ప్రలోబాగాలకు గురి చేసే మతమార్పిడిలను చేస్తున్నారు. ఈ విషయంపై వెంటనే అక్రమ చర్చిని తొలగించుటకు స్థానిక తహసీల్దార్, మున్సిపల్ కమిషర్‌కి, ఎస్ఐ పర్వతాలుకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, భజరంగ్‌దళ్ జిల్లా సహప్రముక్ వాకిటి రమేష్ , భజరంగ్ దళ్ ప్రఖండ ప్రముఖ పసుపుల భీమేష్, మండల ప్రముఖ్ నరేష్ , పట్టణ సహ ప్రముఖ్ దందానూర్ శ్రీను, సురక్ష ప్రముఖ్ , నాగరాజు పికే , నర్సింహ, అన్నంపల్లి రమేష్, ప్రవీణ్, క ల్లూరి అంజి, రఘు, తరుణ్, సాయి , రామాంజనేయులు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్



అయిజ, మేజర్ న్యూస్ ఃఅయిజ పురపాలక సంఘం కర్నూల్ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న పొలం పనులకు వెళ్తూ ఆగి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగి రంగు రంగుల పూలు విరబూసి ఉండటంతో ఆనందం వ్యక్తం చేశారు. పట్టణంలోని అన్ని ప్రధాన రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలలో దాదాపు అన్ని మొక్కలు బాగా పెరుగుతున్నాయని, వాటి ఎదుగుదల కొరకు ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు పోయిస్తున్నామని మొక్కల పెంపకంకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొక్కలకు ఏర్పాటు చేసిన జాలి, మొక్కలు నిటారుగా ఉండటానికి పెట్టిన కట్టేలను కొన్ని మొక్కలకు సరి చేశారు. మొక్కల చుట్టూ గడ్డి ఎక్కువగా పెరిగిందని , దాన్ని తొలగించాలని ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్‌కు ఫోన్ ద్వారా ఆదేశించారు.

# వెయ్యికింటాల పీడిఎఫ్ బియ్యం, రైస్ మిల్ సీజ్



కల్వకుర్తి మేజర్ న్యూస్ :కల్వకుర్తి శివారులోని శ్రీనిధి రైస్ మిల్లులో వెయ్యికింటాల పీడిఎఫ్ బియ్యం పట్టుబడం జరిగిందని, బియ్యాన్ని స్వాదినపరుచుకొని రైస్ మిల్లుని సీజ్ చేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు తెలిపారు. ఆయన వెంట సివిల్ సప్లై డీటీలు నర్సింగరాజు, రవికుమార్, రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

# బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



దేవరకద్ర మేజర్ న్యూస్ః దేవరకద్ర మండలంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి 317 లో భాగంగా నారాయణపేట జిల్లాకు బదిలీ అయిన పీఆర్టీయు టీఎస్ దేవరకద్ర మండలశాఖ అసోసియేట్ అధ్యక్షులు యం.డి.జానీ, కార్యదర్శి రంగయ్యలను గురువారం పీఆర్టీయు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పుట్టపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సన్మాన సభకు పీఆర్టీయు జిల్లా అద్యక్షులు నారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగయ్య, యం.డి.జానీలు విద్యాభివృద్ధికి, పీఆర్టీయు పటిష్టతకు విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బుచ్చారెడ్డి, అశ్విని చంద్రశేఖర్, మండల అధ్యక్షులు పురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యాయులు సురేశ్, రఘువీరన్ గౌడ్, కిషోర్ కుమార్, బాలయ్య, రమేశ్, ఆంజనేయులు, మేరీ గ్రేసి, శైలజ, యంఆర్‌సి సిబ్బంది శ్రీనివాసులు, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ



వెల్దండ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కుప్పగండ్ల ఉమ్మడి గ్రామపంచాయతీ పరిదిలోని కేస్లితండా పంచాయతీలో ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్ నిదులతో గురువారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను సర్పంచ్ బుజ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండా అభివృాఎద్ధి కోసం తనవంతు కృాఎషి చేస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు లక్ష్మణ్ నాయక్ , రమేష్ ముదిరాజ్, నాయకులు అశోక్ ముదిరాజ్ , లక్ష్మణ్ నాయక్, శ్రీను, అమర్ సింగ్, వెంకటయ్య గౌడ్, రమేష్ నాయక్, మత్రు. తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత



వెల్దండ మేజర్ న్యూస్ : తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి కరాటే పోటీలలో పాల్గొనేం దుకు వెళ్తున్న కరాటే విద్యా ర్థులకు గురువారం టీఆర్ఎస్ యువ నాయకులు.యెన్నం శ్రీనివాస్ రెడ్డి. కరాటే దుస్తుల కోసం 25. వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను కనబడచాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ చంద్రశేఖర్. లింగం. విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం



కల్వకుర్తి మేజర్ న్యూస్ :గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే నా ధ్యేయమని తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ అన్నారు. నియోజవర్గ పరిధిలోని తలకొండపల్లి మండలం వేల్జాల గ్రామపంచాయతీ పరిధిలోని ఇశ్రాయపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 27 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన రాచాల పల్లి వెంకటేష్ , రాచా లపల్లి రమేష్, రాచాలపల్లి సారమ్మ , రాచాలపల్లి కుమార్ ఇంటి నిర్మాణం కోసం ఉప్పల ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రత్యేక కృాతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్, ఎంపీటీసీ అంబాజీ మాజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమణి కృాఎష్ణయ్య గౌడ్ నాయకులు . రాజు గ్రామస్తులు. రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణాలు



కల్వకుర్తి మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 63 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు చెందిన చిల్కం సాలయ్య, పుట్నాల రాజు, కాకునుర్ లక్ష్మమ్మ, ఇంటి స్లాబ్ కోసం ఉప్పల ట్రస్ట్ అధినేత జెపిటిసి ఉప్పల వెంకటేష్ సిమెంటు సికులు ఇప్పించారు, ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు చెందిన చిలకం సాలయ్య , పుట్నాల రాజు ,కాకునూరు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎన్న మోహన్ రెడ్డి ,బచ్చు మనోహర్ , బోదాసు నరసింహ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బయోమందుల పేరుతో భారీగా దోపిడి

## చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు

మక్తల్ , మేజర్ న్యూస్ ః మక్తల్ మండలంలో భారీ ఎత్తున రైతులు నిలువు దోపిడికి గురవుతున్నారని ఆరోపమలు వెల్లడవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే మక్తల్ మండలంలో బయోమందులను రైతులకు అందిస్తూ లక్షల సంపాదిస్తున్న బయోమందులు నిర్వాహకులు రైతులు బయోమందులను తీసుకువెళ్లి పంటలకు పిచికారి చేస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. బయోమందుల వినియోగంపై అవగాహన లేని రైతులు ఫర్టిలైజర్ యజమానులు ఏవిస్తే అవి తీసుకువెళ్లి పొలాలలో పిచికారి చేస్తున్నారు. అవగాహన కలిగించాల్సిన వ్యవసాయ అధికారులు మామూలకు అలవాటు పడ్డారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక నేను స్పందించి బయోమందుల వినియోగదారులపై కేసు నమోదు చేయించాలని రైతులకు నష్టం జరగకుండా చూడాలని వ్యవసాయ అధికారులకు రైతులు కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
23 సెప్టెంబర్ 2022

## ఆపదలో ఉన్న వారికి ఆపద్బంధు సీఎం సహాయ నిధి -ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతూ ఆపద సమయంలో ఉన్న నిరుపేదలకు ఆపద్బంధు వంటిది ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం గద్వాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామానికి చెందిన నర్సన్నకు రూ. 1.50లక్షలు, కేటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్రకు రూ. 5లక్షలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్‌ఓసీ మంజూరు కాగా, వాటిని బాధితులు, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయంలో ఉన్న నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ సరోజమ్మ, జిల్లా గ్రంథాలయాల



చైర్మన్ జంబు రామన్‌గౌడ, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ రామేశ్వరమ్మ, ఎంపీపీ విజయ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, కేటిదొడ్డి మండల రైతుబంధు అధ్యక్షుడు హనుమంతు, తెరాస మండల అధ్యక్షుడు ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



మహబూబ్‌నగర్ బ్యూరో మేజర్ న్యూస్ః గ్రూప్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు ఆదేశించారు. వచ్చే నెలలో నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షల నేపథ్యంలో గురువారం ఆయన మహబూబ్ నగర్ పట్టణంలోని రిషి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల గదులు, సీసీ కెమెరాలు లేని గదులు, అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వసతి, ఇతర సౌకర్యాలను పరిశీలించడమే కాకుండా, జూనియర్ కళాశాల యాజమన్యంతో మాట్లాడారు. సీసీ కెమెరాలు లేని గదుల్లో తక్షణమే ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్ష రాసేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు అని, ముఖ్యంగా అవసరమైన మౌలిక సదుపాయాలన్నింటిని పరీక్ష కేంద్రంలో కల్పించాల్సిన అవసరం ఉందని అధికారులను నిర్వహకులను ఆదేశించారు. తనతో పాటు అదనపు కలెక్టర్లు, సీనియర్ అధికారులు కూడా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్నారని, జిల్లాలో గ్రూప్ వన్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను చేపడతామని ఆయన తెలిపారు.

# పీహెచ్‌డీ పట్టా అందుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి , మేజర్ న్యూస్ ః కొంత మందికి చదువుకోవాలనే కోరిక ఉంటుంది. తమకున్న బరువు, బాధ్యతల కారణంగా సమయం ఉండటం లేదని, అవకాశం దొరకడం లేదని చదువును పక్కన పెట్టేస్తారు కొందరు. మరికొంత మంది ఉన్న సమయాన్నే సద్వినియోగం చేసుకుంటూ తమ లక్ష్యాలను చేరుకుంటారు. సరిగ్గా అలాంటి కోవకు చెందిన వారే జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు. మహబూబ్‌నగర్ బీఈడీ కళాశాలకు ప్రధాన ఆచార్యులు, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలకు జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తూ ఎన్నో బాధ్యతలు, సవాళ్ల తన విధి నిర్వహణలో ఎదుర్కోవాల్సి వస్తుంది. విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు క్షేత్ర స్థాయిలో తనిఖీలు రాష్ట్ర, జిల్లాల ఉన్నతాధికారుల సమావేశాలకు హాజరవుతూనే , క్షేత్ర స్థాయిలో అమల పర్చేందుకు జిల్లా , మండల స్థాయి విద్యాధికారులతో సమీక్షల నిర్వహణతో విద్యావ్యవస్థను గాడిలో పై క్రమంలో కుటుంబంతో గడపడానికే ఒక్కోసారి సమయం దొరకదు. అలా అని తన గోల్‌ను ఎప్పుడు పక్కన పెట్టేయలేదు. అనుకున్నది సాధించి తన కలను నెరవేర్చుకున్నారు. పర్యావరణ విద్య అనే సబ్జెక్టు మీద డీఈఓ గోవిందరాజులు ఉస్మానియా యూనివర్శిటీ నుండి పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్శిటీ అద్యాపకుల నుండి గురువారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. పీహెచ్‌డీ పట్టాను ఆయన అందుకున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 600 మంది ఉపాధ్యాయులపై అధ్యయనం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 600 మంది సెకండరీ గ్రేడ్ సైన్స్ , సోషల్ సబ్జెక్టుల ఉపాధ్యాయులపై అద్యయనం చేశారు. ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ వినియోగపై తాను గత కొన్ని ఏళ్లుగా అధ్యయనం చేస్తున్నట్లు డీఈఓ గోవిందరాజులు తెలిపారు. ఈఈ పరిశోధన ఫలితాలను తరగతి గదుల్లో అమలు చేస్తే పర్యావరణం విద్యపై విద్యార్థుల్లో మంచి ఫలితాలు సాధించవచ్చు అని ఆయన తెలిపారు. చేసిన తన పరిశోధన ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారికి ఉపయోగపడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పీహెచ్‌డీ పూర్తి చేయడంలో తనకు సహకరించిన గైడ్స్ ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ ప్రభాకర్‌రెడ్డి, సోషల్ , సైన్స్ ఉపాధ్యాయులు ఇతరులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. డీఈఓ చేసిన పీహెచ్‌డీ పర్యావరణ విద్య అంశం కూడా ఉపాధ్యాయులు, విద్యార్థులకు మరింత ఉపయోగపడుతుందని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉస్మానియా యూనివర్శిటీ అద్యాపకుల ప్రకటన వెలువడిన వెంటనే గురువారం నాగర్‌కర్నూల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది డీఈఓ డాక్టర్ గోవిందరాజుకు ఘనంగా సన్మానించారు.



గోవిందరాజులు ఫైల్ ఫోటోలు

## మత్తు, మాదకద్రవ్యాలు యువతకు ముప్పు : ఎంవిఎస్‌లో నషా-ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ



మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ః కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సాధికారత మంత్రి త్వ శాఖ జారి చేసిన నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర గురువారం నాడు ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.పద్మావతి, మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వినియోగం సమస్య చాప కింద నీరులా విస్తరించి యువతను తీవ్రంగా మానసికంగా ఇబ్బంది పెడుతుందని అన్నారు. మత్తు, మాదక ద్రవ్యాల ద్వారా యువత మానసిక ప్రశాంతత కోల్పోతున్నారన్నారు. కార్యక్రమంలో గురువారం నాడు కళాశాలలో డ్రగ్ ఫ్రీ క్యాంపస్‌గా మార్చాలని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అంతర్జాల మాధ్యమం ద్వారా ప్రతిజ్ఞలో పాల్గొనుటకు సంబంధిత లింకును అందించారు. విద్యార్థులు నషా ముక్తాభారత్ అభియాన్ ప్రతిజ్ఞను చదివి తమ వ్యక్తిగత వివరాలు నమోదు చేసి అంతర్జాల ద్రవపత్రాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డా.ఎం.విజయ్‌కుమార్, ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, బిఆర్ఆర్ డిగ్రీ కళాశాల జడ్చర్ల ప్రిన్సిపాల్ చిన్నమ్మ, కళాశాల సీనియర్ అద్యాపకులు డా.జీ.సత్యనారాయణ గౌడ్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఎం.చంద్రశేఖర్, రాఘవేందర్ రెడ్డి, నాగరాజు, ఖాదర్ అలీ, డా.బి.స్వరూప, విద్యార్థులు వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వైస్ ఎంపీపీ



మదనాపురం, మేజర్ న్యూస్ ః మండల పరిధిలోని దంతనూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు దారమోని సూర్య నారాయమ ప్రమాదవశాత్తు మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు వైస్ ఎంపీపీ యాదమ్మ గోపాల్ మృతుడు ఇంటి దగ్గరకు చేరుకొని మానవతాదృక్పథంతో పార్తివదేహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. మృతుడు కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు మండల నాయకులు , గ్రామ పార్టీ అధ్యక్షుడు చుక్క కృష్ణ, మండల నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జమ్ములు, మైబు, నర్సింహరాము, కృష్ణయ్య, వెంకటయ్య, రవి ప్రభాకర్, శాంతమ్మ తదితరులు హాజరయ్యారు.

## కాంప్లెక్స్ నిర్మాణం వెంటనే చేపట్టాలని ధర్నా



దేవరకద్ర మేజర్ న్యూస్ః దేవరకద్ర మండల కేంద్రంలో గురువారం నాడు వీరభద్ర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నటువంటి కాంప్లెక్స్ నిర్మాణాలు ఆలస్యంగా చేయడంతో నిర్మాణం కోసం బాధితులు ఒక్కొక్క కాంప్లెక్స్ నిర్మాణానికి డబ్బులు కట్టి బాధితుల కోసం నిరాహర దీక్షలు టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండ ప్రశాంత్‌రెడ్డి బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ 2.32 కోట్ల రూపాయలు వసూలు చేసి నాలుగు సంవత్సరాలు పూర్తయిన పట్టించుకోవడం లేదని ధర్నా చేశారు. దేవస్థానం చైర్మన్ మారిన ఇప్పటికి కూడా నూతన చైర్మన్ కావడంతో నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు వాకిటి ఆంజనేయులతో పాటు మహేశ్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు, బ్యాగులు పంపిణీ





కోయిల్‌కొండ మేజర్ న్యూస్ః తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చిన దుప్పట్లు, బ్యాగులను, బూట్లను మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి మౌలిక వసతులు కల్పించి దాని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కృష్ణయ్య, హస్టల్ వార్డెన్ సత్యనారాయణ, జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పారుపల్లి కృష్ణయ్య, నారాయణపేట టిఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త రవీందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## వీఆర్ఏలకు సంఘీభావం ప్రకటించిన ఎమ్మెల్యే







వంగూరు మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా ఆడపడుచులకు దసరా కానుకగా బతుకమ్మ చీరలను అందజేస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే ప్రభుత్వ విపుగువ్వల బాలరాజు తెలిపారు ఆయన గురువారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో సీసి రోడ్డు పనులను ప్రారంభించారు అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా అందజేస్తున్న బతుకమ్మ చీరలను వంగూరు చారగొండ మండలాల మహిళలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృా ఎద్ధితో పాటు నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుపరచుకున్నట్లు ఆయన తెలిపారు అన్ని రంగాలలో మహిళలు అభివృాఎద్ధి చెందడానికి చేయూతను ఇస్తున్నట్లు ఆయన తెలిపారు సంక్షేమ పథకాల అమలులో మహిళల కు పెద్దపీట వేస్తున్నట్లు ఆయన తెలిపారు నిరుపేద మహిళల కోసం దసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో తమ డిమాండ్ల సాధనకై గత రెండు నెలలుగా సమ్మెను చేపట్టినవీఆర్ఏల కు సంఘీభావం తెలిపారు దీంతోపాటు రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ వీఆర్ఏల సమస్యలను పరిశీలించి న్యాయం చేస్తామని చెప్పడం జరిగిందని చెబుతూ సమ్మెను విరమించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మ లాలు యాదవ్ సర్పంచ్ అక్కి లావణ్య ఎల్ల గౌడ్ వంగూరు తాసిల్దార్ రాజు నాయక్ చారగొండ తాసిల్దార్ నాగమణి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి జిల్లా కోఆప్షన్ నెంబర్ హమీద్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృాఎష్ణారెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గణేష్ రావు కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంద రాజేందర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్లు ఆనంద్ రెడ్డి రాజా రంగారావు ఎంపీటీసీలుసాయిలు జీవన్ ఉపసర్పంచ్ వేమారెడ్డి కేటీఆర్ సేవాసమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ జయ ప్రసాదరావు దేవా జంగయ్య తవిటి నాగేష్ సద్దాం తదితరులు పాల్గొన్నాం.

# వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

## -అధికారుల పనితీరుపై మండిపడ్డ ప్రజా ప్రతినిధులు
## -మహిళా రుణాల అవకతవకలపై విచారణ ఎప్పుడు





మిడ్జిల్ మేజర్ న్యూస్ ః మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కాంతమ్మ అధ్యక్షతన వాడివేడిగా సాగింది కొంతమంది అధికారుల పనితీరు బాగాలేదని ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల పై అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతలేరన్నారు మిషన్ భగీరథ నీళ్లు కలుషితమవుతున్నాయని సర్పంచులు తెలిపారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టి స్వచ్ఛమైన మిషన్ బగీరథ నీళ్లు అందించాలని కోరారు మిడ్జిల్ మండల వివో మహిళా సంఘాల నుండి 20 లక్షల రుణాలు గోల్మాల్ చేసిన నేటి వరకు రికవరీ చేయకపోవడం పై ఏపియం రాందాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు గతంలో రుణాల అవకత వకలపై పిడికి ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఎంపిటిసిలు అన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న విద్యుత్ అధికారులు మాత్రం 12 గంటలే వస్తుందని సూచించారు గ్రామాలలో సీజనల్ వ్యాదులు వ్యాప్తి చెందుతున్న వైద్య సిబ్బంది ఎలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరింస్తున్నారని మండిపడ్డారు గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాదుల పట్ల ప్రమాదం చేస్తూ తగు సూచనలు సలహాలు ఇవ్వాల్సింది పోయి ఆసుపత్రికి పరిమితమయ్యారని వారు ఆరోపించారు పలు సమస్యలు పట్టించుకోని అధికారులపై జిల్లా అధికారులకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో సాయి లక్ష్మి ఎంపిఓ అనురాధ, డాక్టర్ వంశీ ప్రియ, వైస్ ఎంపీడీవో తిరుపతమ్మ, సర్పంచులు జంగారెడ్డి, నారాయణరెడ్డి, జంగయ్య, మంగమ్మ, సంయుక్త, రాధిక, మంజుల, ఎంపీటీసీలు గౌస్ సుదర్శన్ రాజారెడ్డి నర్సింలు యశోద వసంత, ఆయా గ్రామాల కార్యద ర్శులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల బదిలీలు, పదోన్నతులపై ఒత్తిడి పెంచుతాం

## -పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు నారాయణ్ గౌడ్ -దేవరకద్ర మండలంలో జోరుగా పీఆర్టీయు టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



దేవరకద్ర మేజర్ న్యూస్ ఃరాష్ర్టంలో దీర్ఘకలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను సత్వరమే చేపట్టాలని పీఆర్టీయు టీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై మరింతగా ఒత్తిడి పెంచుతామని పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు జి.నారాయణ్ గౌడ్ వెల్లడించారు. పీఆర్టీయు టీఎస్ దేవరకద్ర మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని లక్ష్మీ పల్లి, హాజిలాపూర్, చౌరర్ పల్లి, బస్వాయి పల్లి జాన్గరాల, కేజీ బివి, పుట్టపల్లి పాఠశాలలను సందర్శించి ముమ్మరంగా పీఆర్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశల్లో నారాయణ్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కాటే పల్లి జనార్ధన్ రెడ్డి, రఘోత్తమ్ రెడ్డి ల పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిరెల్లి కమలాకర్ రావులు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తూ ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తే పీఆర్టీయు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో పీఆర్టీయు పోషిస్తున్న పాత్ర ఎనలేనిదనే విషయంప్రతి ఉపాధ్యాయుడు గుర్తించాలని అన్నారు. ప్రతి ఒక్కరు పీఆర్టీయు చేరాలని ఈ సందర్భంగా నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. కేజీబివిలో పనిచేస్తున్న ప్రత్యేక అధికారులు, పీఆర్టీల సమస్యలు పరిష్కరించిన ఘనత పీఆర్టీయు దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బుచ్చారెడ్డి, అశ్విని చంద్రశేఖర్, మండల శాఖ అధ్యక్షులు పురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజయ్య, ఆయా పాఠశాలల హెచ్‌యంలు సల్వాచారి, జైపాల్‌రెడ్డి, భద్రియా నాయక్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు : ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి



కోయిలకొండ మేజర్ న్యూస్ ః ఆదివారం అమావాస్య రోజు శ్రీ రామ క్షేత్రం పైన వెలిసిన స్వయంభు శ్రీ రామ పదాన్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సహకారంతో శ్రీ రామ్ కొండ కేత్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఆదివారం అమావాస్య రోజు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ పారుపల్లి కృష్ణయ్య, శ్రీరాముని ఆలయ పూజారి రాఘవేంద్ర రావు, మండల రైతు కన్వీనర్ మల్లయ్య యాదవ్, జిల్లా రూతు కమిటీ నెంబర్ శ్రీనివాస్ రెడ్డి, భీం రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజ వర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా కురుమూర్తి






మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ ః మహబూబ్‌నగర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నాడు జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు భరత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, జడ్చర్ల మండలనికీ చెందిన కురుమూర్తి ఎస్ ఎఫ్ ఐలో కొంత కాలం పని చేశాడు. కుటుంబ పరిస్థితుల వల్ల సంఘానికి కొన్ని రోజులుగా దూరంగా ఉన్నారు. తిరిగి మళ్లీ ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా కురుమూర్తి ని ఎన్నుకున్నామని తెలిపారు. జడ్చర్ల మండలం కేంద్రం లో విద్యార్థుల పక్షాన. విద్యార్థులకు ఎ సమస్య వచ్చినా ముందుండి పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, రాధిక కురుమూర్తి, నందు, స్వ_ప్ప, రమాదేవి, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నుల పంపిణీ



వెల్దండ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం వాసవి క్లబ్ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు అనంతరం అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు పలకలు. ఫ్యాన్ ను బహుకరించారు అనంతరం పూల మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ కల్మిచర్ల గోపాల్. వాసవి క్లబ్ వెల్దండ చాటర్ ప్రెసిడెంట్ పూరి రమేష్ మరియు డిస్టిక్ 108 డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ ఇరివెంటి రమేష్ మరియు జోన్ చైర్మన్ ఆకారపు నాగరాజు . ప్రధాన కార్యదర్శి పూరి అనిల్ కోశాధికారి పాలాది సంతోష్ కుమార్ . వాస.తిరపతయ్య. జగదీశ్వర్. గోవర్ధన్ .రవీందర్ .లక్ష్మయ్య భాస్కర్ . తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోయిల్ సాగర్‌లో చేప పిల్లల విడుదల

దేవరకద్ర మేజర్ న్యూస్ ః దేవరకద్ర మండలం పరిధిలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు లో శుక్రవారం నాడు 11 గంటలకు చేప పిల్లలు విడుదల చేయడానికి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కార్యక్రమానికి వస్తున్నట్లు దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం చేస్తారని డోకూర్ గ్రామంలో కేజీబీవీ పాఠశాల అదనపు గదుల ను ప్రారంభిస్తారు.అదేవిధంగా కౌకుంట్లలో పింఛన్ల పంపిణీ తో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడానికి అందరు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొని చేయడానికి అందరు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మదనాపురం, మేజర్ న్యూస్ ః సీఎం సహాయ నిధి పథకం నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన కవితలకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన ఎల్‌ఓసీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల వైద్య సహయానికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో ధైర్యాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, సింగిల్‌విండో చైర్మన్ వంశీధర్‌రెడ్డి, సర్పంచ్ రాం నారాయణ, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, జిల్లా రైతు బంధు సభ్యులు, రవీందర్‌రెడ్డి, కురుమూర్తి, స్వామి, పాలక సభ్యులు గోపీ, స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ నాగరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోజ్‌కుమార్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్‌ల పర్మిషన్ల రిజిస్ట్రేషన్‌ల సర్టిఫికెట్లను పరిశీలన



అయిజ, మేజర్ న్యూస్ ః జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ చాంద్ నాయక్ ఆదేశాల మేరకు అయిజ మండల కేంద్రంలో జిల్లా వైద్య సిబ్బంది టీం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సిద్దప్ప ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇర్షాద్ , సీహెచ్‌ఓ రామకృష్ణ , జిల్లా ఎన్‌సిడి కో ఆర్డీనేటర్ శ్యాం సుందర్ , యిజ పీహెచ్‌సీ ఓబులేష్ , ఎంపీహెచ్‌ఈఓ , అయిజ పట్టణంలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో భువనేశ్వర్ నర్సింగ్ హోం, శ్రీనివాస నర్సింగ్ హోం , శ్రీ కృష్ణవేణి హోం, వెరిపికేషన్‌లు జరిగాయి. ఆ వెరిపికేషన్‌లో ల్యాబ్ ఒక పర్మిషన్లు ఉన్నాయా లేదా , ప్రతిదీ వైద్యాధికారులు పరిశీలించడం వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, , అలాగే బాత్రూం శుభ్రం పెట్టుకోవాలని హెచ్చరించారు.

# పంచాయతీలపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ



కులకచర్ల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)ః రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలపైచిన్నచూపు చూస్తుందని ముజాహిద్ పూర్ సర్పంచ్ పడగల లక్ష్మి ఆనంద్ అన్నారు. మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ(ఎన్‌ఆర్‌ఈజిఎస్) కింద పనులు చేసిన గ్రామ పంచాయితీలకు వెంటనే నిధులు రిలీజ్ చేయాలిమన ఊరుమనబడి సెలెక్ట్ అయినపాఠశాలకు వెంటనేడబ్బులు మంజూరు చేయాలని ఆమెఅన్నారు. గ్రామాల్లో మార్చిలో వేసినసీసీ రోడ్లుగ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పనులకు (ఎన్‌ఆర్‌ఈజీఎస్) నిధులతో చేసిన వర్కులకు చేసినెలలుపూర్తయిన పనులు చేసినసర్పంచ్లకు నిధులు మంజూరు చేయకపోవడం చాలా బాధాకరంప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీలోచేసిన అభివృద్ధి పనులకు వెంటనే నిధులుమంజూరు

### చేసిన పనులకునిధులు రాకపోవడంతోఅభివృద్ధికి అడుగడుగునా ఇబ్బందులు

### ముజాహిద్ పూర్ సర్పంచ్ పడగల లక్ష్మిఆనంద్.

చేయాలని ఆమె అన్నారు. ప్రభుత్వంనిధులువిడుదల చేయకుండా ఒక కార్యాలయాలముందుధర్నా చేస్తామని ఆమెతెలిపారు. గ్రామ పంచాయతీలకు డబ్బులు ఇవ్వాలి లేని పక్షంలో గ్రామాల్లో అభివృద్ధి నోచుకోనిపరిస్థితి నెలకొన్నదిసర్పంచ్ లు ఏదైనా పని చేయాలంటే డబ్బులువస్తాయో రావని ఆందోళన చెందుతున్నారు. గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందిమనఊరు మనబడి సెలెక్ట్ అయిన పాఠశాలకు పనులు చేసిన నేటికి డబ్బులు ఇవ్వకపోవడంచాలాదారుణం ప్రభుత్వం గ్రామసర్పంచ్ లపైఒత్తిడి తీసుకొచ్చి పనులు చేయించిందని. పనులు చేసిన వారికి వెంటనే నిధులు విడుదలకృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టీఆర్ఎస్ పార్టీ దమగ్నాపూర్ సర్పంచ్ రాజీనామా



చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ ఃమండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామ సర్పంచ్ జి. హన్మంతురెడ్డి, టీఆర్ఎస్ పార్టీకి గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీలో సరైన గౌరవం ఇవ్వడం లేదని దీనిని అవమానంగా భావించిఈ టీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఈ రాజీనామా పత్రాన్ని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోట రాములుకు పంపించినట్లు ఆయన తెలిపారు.

# ఆత్మ రక్షణకు కరాటే



చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ ఃఆత్మ రక్షణకై ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని టైక్వాండో ఇంటర్నేషనల్ రిఫ్రీ, ఇండియా కోచ్ ఒలంపిక్ అసోసియేషన్ బోర్డు మెంబర్ మాస్టర్ యుగేందర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎల్లో బెల్ట్ , ఎల్లో వన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో అర్హత కలిగిన పోటీదారులకు ఎల్లో బెల్టును అందజేసినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత, చిన్నారులు టైక్వాండో కరాటేలో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ రమేష్‌గౌడ్, శిక్షణ పొందుతున్న వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు వీఆర్‌ఏల సంఘం నాయకులు మంత్రి కేటీఆర్‌తో భేటీ

- వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి మంత్రి కేటీఆర్ సానుకూల స్పందన
- వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్



పూడూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)ః వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాదులో ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను అయన కార్యాలయంలో కలిసి ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌తో ఫోన్లో సంభాషించి వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. వీఆర్‌ఏల జేఏసీ రాష్ట్ర కమిటీలో విఆర్‌ఏలుగా లేనివారు కొందరు ఉన్నారని వీఆర్‌ఏ జేఏసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీ ఆధ్వర్యంలో నేడు బండ ప్రకాష్ తో కలిసి ఐటి శాఖ మంత్రితో విఆర్‌ఏ సమస్యల పరిష్కారానికి చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్టంలో ఉన్న 23 వేల వీఆర్‌ఏల కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి కేటీఆర్‌కు చరవాణిలో విన్నవించినట్లు తెలిపారు. వీఆర్‌ఏల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరారు పే స్కేల్ అమలు చేయాలని అన్నారు. 55 సంవత్సరాలు దాటిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అర్హులైన వీఆర్‌ఏలకు ప్రమోషన్లు కల్పించాలని విన్నవించారు. ఇందుకు మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందిస్తూ సమయం ఇచ్చినట్లు తెలిపారు. వీఆర్‌ఏల హక్కుల కొరకై అనునిత్యం శ్రమిస్తున్న శ్రీనివాసులు వీఆర్‌ఏలు అభినందించారు.

## బతుకమ్మ చీరల పంపిణీ చేసిన కౌన్సిలర్ కొడే మహేష్



మేడ్చల్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)ః మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు లో మహిళాలకు బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వంబతుకమ్మ పండుగ సందర్భంగా కానుకగా అందజేస్తున చీరలను పంపిణీ చేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం మహిళల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అహర్నిశలు కృషి చేస్తున్నారు. కే సీ ఆర్ బాటలో మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ తెలంగాణలో మేడ్చల్ నియోజకవర్గాన్ని ముందుండాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ అత్వెల్లి అర్చన సందీప్ గౌడ్, మేడ్చల్ మున్సిపల్ ఆర్పీలు బాలమణి, అనిత, లోలాక్షి, సంతోషి, హజ్ర మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది ప్రవీణ్, రాజేందర్, సురేందర్ రెడ్డి మేడ్చల్ పట్టణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ వాయిదా వేయాలి : తపస్ డిమాండ్



మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ః శనివారం నాడు నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ మీటింగులో వాయిదా వేయాలని గురువారం నాడు పత్రిక ప్రకటనలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కరుణాకర్ గౌడ్, బొల్లం సునీల్ కుమార్ కోరారు. తెలంగాణ సాంస్కతిక ప్రతీక, ప్రకృతి పండుగ బతుకమ్మ పండుగను పాఠశాలల్లో కులమతాలకతీతంగా ఘనంగా నిర్వహించుకుంటారు. ఇప్పటికే అన్ని పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలకు ప్రణాళిక రూపోందించుకున్నారు. శనివారం జరిగే స్కూల్ కాంప్లెక్స్ మీటింగులో వాయిదా వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. కనీసం మహిళా ఉపాధ్యాయులకైన మినహాయింపు ఇవ్వాలని కోరారు.

# ప్రజా సంగ్రామ యాత్రకు బిజెపి కార్యకర్తలు



కులకచర్ల మేజర్ న్యూస్ (సెప్టెంబర్22): నగరంలో నిర్వహిస్తున్న4వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభకు కుల్కచర్ల మండలం నుండి పెద్ద సంఖ్యలుబిజెపికార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. మండల కేంద్రంలో ప్రజా సంగ్రామ యాత్రకు బయలుదేరిన కార్యకర్తల నుజండా ఊపి ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షులుమహిపాల్ ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీకార్యకర్తలుఆంజనేయులుమహిపాల్ వెంకటేష్ శ్రీనివాస్ మహేష్ మల్లేశంఆంజనేయులు ప్రవీణ్ నరేష్ యాదయ్య రాజశేఖర్ వెంకటయ్యచెన్నయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నుండి అధికంగా జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను సాధించాలి : అదనపు కలెక్టర్



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ : జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు పొందేందుకు ఇచ్చిన ఆన్‌లైన్ ప్రశ్నావళికి సరైన జవాబులు నింపేందుకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ మను చౌదరి ఎంపీడీఓలను ఆదేశించారు. జాతీయ స్థాయి ఉత్తమ గ్రామాలు, మండలాల ఎంపికకు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల సమగ్ర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసి నాగర్‌కర్నూల్ జిల్లా నుండి అధికంగా జాతీయ గ్రామ పంచాయతీ అవార్డు పురస్కారాలు సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ పంచాయతీరాజ్ అవార్డులకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేస్తూ జారీ చేసిన ఆన్‌లైన్ ప్రశ్నావళిపై మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓలకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. మొత్తం 9 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 9 థీమ్‌లను పొందుపర్చి 113 ప్రశ్నలను ఇవ్వడం జరిగిందన్నారు. 9 థీమ్‌లలో పంచాయతీరాజ్ , విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, గ్రామ పంచాయతీలలో మౌళిక సదుపాయాలు, జీఓనోపాధి తదితర అంశాలపై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రవేశపెట్టిన పథకాల మలు తీరుపై ప్రశ్నలు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కో ప్రశ్నపై అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో పూర్తి అవగాహన కలిగి ఉండి పూర్తి డేటాతో ఉంటేనే ఆన్‌లైన్‌లో ప్రశ్నలకు సరైన జవాబులు ఇవ్వవచ్చన్నారు. జిల్లాలోని 20 మండలాల నుండి ఉత్తమమైన ఒక్కో గ్రామ పంచాయతీని ప్రాథమికంగా గుర్తించిన గ్రామ పంచాయతీల పంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీఓలు, ఎంపీఓలకు ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని టీఎస్ ఐపాడ్‌లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆన్‌లైన్‌లో ప్రశ్న పత్రాల విషయంలో శిక్షణ తరగతిలో పూర్తి అవగాహన చేసుకోవాలని ఏమైనా అనుమానాలు ఉంటే అక్కడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. సరైన సమాచారంతో సమాధానాలు నింపి జిల్లా నుండి ఎక్కువ అవార్డులను సాధించేందుకు జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు సమన్వయంతో పని చేసి అత్యధిక అవార్డులు సాధించేలా కృషి చేయాలన్నారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ నియంత్రణ, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని , విద్యార్థుల ద్వారా ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ కృష్ణ, డీఆర్డీఓ నర్సింగరావు, డీఈఓ గోవిందరాజులు, శిశు సంక్షేమ అధికారిని వెంకటలక్ష్మి, ఈఈ ఇంట్ర శ్రీధర్‌రావు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్ తుప్పత్రాల పాఠశాలలో ఆయుర్వేద వైద్య శిబిరం



అయిజ, మేజర్ న్యూస్ :అయిజ మున్సిపాల్టీ పరిధిలోని యూపీఎస్ తుప్పత్రాల పాఠశాల విద్యార్థులకు ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ శిల్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుర్వేద వైద్య శిబిరంలో విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ అనారోగ్య బారిన పడకుండా దినచర్య .. ఋతుచర్య .. ఆరోగ్య పరిరక్షణపై ఆమె మాట్లాడుతూ సూర్యోదయం ముందుగానే నిద్రలేచి ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆమె తెలియజేసారు. అలాగే పత్యం .. ఆపత్యం, ప్రాముఖ్యత, పెరట్లో మందు మొక్కలు, గృహ వైద్యం, యోగాబ్యాసన సూత్రాలకు సంబంధించిన అంశాలు వివరిస్తూ విద్యార్థులందరికి ఒక బుక్లెట్ పుస్తకం ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో అనారోగ్య సమస్యలను విద్యార్థులకు చెక్ చేసి ఆయుర్వేద గులికలు ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానోపాద్యాయులు కె. రవీంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయుర్వేదం పై అవగాహన పెంచుకొని వ్యాధినయం చేయటం కన్నా వ్యాధి నివారణే ముఖ్యమని తెలిపారు. తదనంతరం విద్యార్థులకి చిన్న చిన్న సమస్యల కోసం కొన్ని ఆయుర్వేద గుళికలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కె. రాఘవేంద్ర, ఆయుర్వేద ఆసుపత్రి సిబ్బంది, సుధాకర్, ఉపాద్యాయులు వీరేష్ , బొజ్జన్న, జ్యోతి, సరస్వతి, రేణుక, గ్రామస్తులు , భీమన్న, రామలింగయ్య పాల్గొన్నారు.

## బాలల న్యాయచట్టంలో తీసుకువచ్చిన సవరణల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు

మహబూబ్‌నగర్ బ్యూరో మేజర్ న్యూస్: బాలల న్యాయచట్టంలో తీసుకువచ్చిన సవరణల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు తెలిపారు. గురువారం కేంద్ర మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ సెక్రెటరీ ఇందివర పాండే బాలల న్యాయ చట్టంలో తీసుకువచ్చిన సవరణలను వీడియో కాన్ఫరెన్సు ద్వారా వివరించారు. గతంలో కుటుంబ న్యాయస్థానం ద్వారా మాత్రమే దత్తత తదితరాంశాలు ఉండేవని, ఇప్పుడు చట్టాన్ని సవరించి అట్టి అధికారాలను జిల్లా కలెక్టర్లకి అప్పగించినట్లు ఆయన వెల్లడించారు. సవరించిన చట్టం ప్రకారం జిల్లా కలెక్టర్లు వ్యవహరించాలని సూచించారు. కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలను ఆదుకునే విషయంలో కూడా జిల్లా కలెక్టర్లకు పూర్తిస్థాయిలో అధికారం ఇచ్చినట్లు కేంద్ర కార్యదర్శి తెలిపారు. అదే విధంగా స్పాన్సర్షిప్ పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని 2000 రూపాయల నుండి 4 వేలకు పెంచినట్లు ఆయన తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు మాట్లాడుతూ చట్టంలో సవరించిన మార్పులకు అనుగుణంగా బాలల న్యాయ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తామని, ముఖ్యంగా



బాలల న్యాయ చట్టంపై ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం, డిఆర్డిఓ యాదయ్య, డిఎస్పి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో ఏకాగ్రత పొందవచ్చు



నర్వ మేజర్ న్యూస్: నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని పెద్దక డు మూర్ గ్రామంలో విద్యార్థులకు ధ్యానం గురించి అవగాహన కల్పిస్తున్న సీనియర్ ధ్యానులు ప్రతి ఒక్కరు నిత్యం ధ్యానం చేయడం అలవర్చుకోని ఏకాగ్రత సాధిం చవచ్చునని నర్వ ధ్యాన పిరమిడ్ పిరుచువల్ సొసైటి సీనియర్ మాస్టర్ బంగ్లా ఆంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్ద కడుమూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధ్యానంపై అవగాహన సదస్సు జరి గింది. ఈ సందర్భంగా విద్యార్థులచే ధ్యానం చేయించారు. ధ్యానం వల్ల కలిగే లాభాలను తెలిపారు. ప్రతి ఒక్కరు రోజు 45 నిమిషాల పాటు ధ్యానం చేయడం అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్యానం పరిమిడ్ సభ్యులు టి. సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఇన్‌స్పైర్ అవార్డుకు మాంటిస్సోరి విద్యార్థి ఎంపిక

### -అల్లంపూర్ మాంటిస్సోరి యాజమాన్యం, విద్యార్థి దీపికను అభినందించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జాతీయ ఇన్‌స్పైర్ అవార్డులకు తెలంగాణ రాష్ట్రం నుంచి జోగుళాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ మాంటిస్సోరికి చెందిన విద్యార్థి దీపిక టాప్‌లో 60లో ఒకరిగా ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేటులోని కలెక్టర్ చాంబర్‌లో జాతీయ ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైన విద్యార్థి దీపిక, పాఠశాల యాజమాన్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14, 15, 16వ తేదిల్లో ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరిగిన జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ అండ్ ప్రాజెక్టు పోటీల ఇన్‌స్పైర్ అవార్డులకుగానూ తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 8 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించగా, 8 పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. పోటీల్లో మొత్తం 60ప్రాజెక్టుల ప్రదర్శనలు జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కాగా, మన రాష్ట్రం నుంచి 8 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులు ఉన్నాయని, అందులో గద్వాల జిల్లాకు చెందిన పి. దీపిక సైంటిఫిక్ బ్యాగ్ అనే ప్రాజెక్టు 60ప్రాజెక్టులలో ఒకరుగా ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమన్నారు. జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో గద్వాల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి నిఖిలేశ్వర్, సత్యసాయి పాఠశాల విద్యార్థిని సాహితి, అల్లంపూర్ మాంటిస్సోరి పాఠశాల నుంచి దీపిక, తరుణ్‌కుమార్ రెడ్డి ఉన్నారని తెలిపారు. విద్యార్థి దీపికతో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు చేయాలన్న ఆలోచన ఎందుకొచ్చిందని ప్రశ్నించగా, తాను రైతు కుటుంబం నుంచి వచ్చాను, రైతుల కష్టాలు చూసే ఈ నిర్ణయం తీసుకున్నానని, మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని తాను కూడా కలెక్టర్ కావాలనే ఆకాంక్ష మొదలైందని సమాధానమివ్వడంతో కలెక్టర్ మంచిగా చదువుకొని ఇలాంటి ప్రాజెక్టులు మరెన్నో చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీహర్ష, రాధిక, మురళికృష్ణ, సత్తార్‌వలీ, మురళిమోహన్, మాధవరాయుడు, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాగోస బీజేపీ భరోసా యాత్రకు ముఖ్య అతిథిగా తల్లోజు ఆచారి : జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేటి నుండి చేపట్టే రెండవ విడత ప్రజాగోస బీజేపీ భరోసా యాత్రకు ముఖ్య అతిథిగా జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరువుతున్నట్లు జిల్లా అధికార ప్రతినిది పెద్దిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ పిలుపు మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. ఏ. రాజవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి నియోజ కవర్గంలో 2వ విడత ప్రజా గోస బీజేపీ భరోసా యాత్ర బైక్ ర్యాలీ వనపర్తి మండలం ఖాసీంనగర్ గ్రామంలో ప్రారంభమై గోపాల్‌పేట మండలం గూండా ప్రయాణించి సెప్టెంబర్ 23 శనివారం రాత్రి రేవల్లి మండలంలో ముగుస్తుందని అన్నారు. ఈ యాత్రకు ముఖ్య అతిథులుగా మొదటి రోజు జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, రెండవ రోజు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి, యాత్ర ప్రముఖ్ దేవకి వాసుదేవ రావు, జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్ పాల్గొంటారని తెలిపారు. ఈ యాత్రలో బీజేపీ బూత్ కమిటీ సభ్యులు, మండల కమిటీ, జిల్లా కమిటీ, వివిధ మోర్చాలా కార్యవర్గాలు పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.